BHARATH SAMACHAR DIGITAL

27, జులై 2024, శనివారం

భారత్ సమాచార్

మహిళ బట్టలు ఆరేస్తుండగా ..?



భారత్ సమాచార్.నెట్, హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీలో ఓ కామాంధుడు రెచ్చిపోయాడు. మహిళను అసభ్యంగా తాకి పారిపోయాడు. మొఘల్‌పురా పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్ షాహి ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. పాతబస్తీలో మహిళను జుగుప్సాకరంగా తాకుతూ వికృత చేష్టలు చేసిన ఘటన కలకలం సృష్టించింది.

బట్టలు ఆరేస్తుండగా:

ఓ మహిళ తన ఇంటి వరండాలోనే బట్టలు ఆరేసుకుంటుండగా ఓ కామాంధుడు ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమెను అసభ్యంగా తాకాడు. దీంతో ఆ మహిళ గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి బైక్‌పై పారిపోయాడు. ఇంట్లోనే ఉన్న ఆమె భర్త.. ఆ నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించాడు. స్థానికులు కూడా అతడి వెంట పరిగెత్తారు. కాని బైక్‌పై స్పీడ్‌గా వెళ్లి పరారయ్యాడు. దీంతో బాధిత మహిళ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీటీవీ ఫుటేజీని సేకరించారు. అయితే ఈ వీడియోలు వాట్సాప్‌లలో వైరల్ అయ్యాయి. చిన్నపిల్లల్ని ఎత్తుకెళ్లే గ్యాంగ్ హైదరాబాద్‌లోకి ప్రవేశించిందంటూ పుకారు షికారు చేసింది. కానీ పోలీసులు క్లారిటీ ఇచ్చారు. దీని వెనుక ఘటనను వెలుగులోకి తెచ్చారు. సౌత్‌జోన్ డీసీపీ స్నేహ మెహరా, మొఘల్‌పురా సీఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామన్నారు.

© 2024 Bharath Samachar